# యూనివర్శిటీ బుల్లెమ్మ!

ఎన్నవెళ్ళి రాజమౌళి

ఒకటి... రెండు... మూడు... అంటూ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ అప్‌స్టెయిర్స్ ఎక్కేటపుడు మెట్లు లెక్కిస్తూ తనలో తనే స్వగతంగా నవ్వుకుంది తారాబాయి. ఇప్పటికే టర్మ్‌క్లాసెస్ రెండుసార్లు ముగిసాయి. క్లాసెస్‌కి వచ్చినప్పుడల్లా ఎన్నిసార్లు మెట్లు లెక్కించినా మక్కువ తీరడంలేదు. తను ఎం.ఎ. దూరవిద్యలో చేరతానని కలలో కూడా అనుకోలేదు. అటువంటిది ప్రీవియస్‌లో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత పొందింది.

హలో... హలో... అన్న మిత్రత్రయాన్ని చూసి హలో... అంటూ నవ్వుతూ పలకరించింది తారాబాయి.

"నీలో నీవే నవ్వుతూ మెట్లెక్కేస్తున్నావ్... ఏమిటి విశేషం" అంది మల్లేశ్వరి.

తారాబాయి తనలో తను నవ్వుకున్నాను అనుకుంది. కానీ అదేదో బయటకే నవ్వినట్లుంది. అందుకే ఈ గడుగ్గాయిల కంటబడింది.

"అబ్బ... ఏమీలేదు గానీ, మీ రిజల్ట్స్ ఎలా వచ్చాయి చెప్పారుకాదు" అంది.

ఎప్పుడూ గలగలా మాట్లాడే మల్లేశ్వరి మిగతా వారిని మాట్లాడనివ్వకుండా– "ఆ... నేను, లలిత ఫస్ట్. శకుంతల మాత్రం సెకండ్. మరి నీ సంగతి చెప్పనేలేదు" అంది.

నేను కూడా ప్రథమశ్రేణిలో పాసయ్యానంది తారాబాయి.

సరే... మనమిప్పుడు పైకివెళ్ళి చేసేదేమీ లేదు. లంచ్ అవరేనాయె... రోడ్డు ఆవలకు వెళ్ళి టీ త్రాగి వద్దాం పదండి" అంది మల్లేశ్వరి.

ఔను! నాకు కూడా తల భారంగా ఉంది. క్విక్ తొందరగా కానివ్వండి. అన్న లలితతో – "నీకెప్పుడూ తొందరే... అక్కడికేగా వెళ్ళేది" అని దారితీసింది తారాబాయి. నలుగురూ వెళ్ళి రోడ్డు ఆవల పచ్చికపై కూర్చున్నారు. శకుంతల నాలుగు వేళ్ళు చూపి, టీ స్టాల్ అబ్బాయికి సైగచేయడంతో టీలు రావడం – త్రాగడం జరిగిపోయింది.

శకుంతల ఎంత వారించినా వినకుండా టీస్టాల్ వద్ద బిల్లు చెల్లించి వచ్చింది మల్లేశ్వరి. తెల్లచీరపై నల్ల చుక్కలు, నల్ల జాకెట్టు, మల్లెలు – కనకాంబరాలు జడలో తురుముకున్న తారాబాయిని తదేకంగా చూసి మల్లేశ్వరి "నలభైఐదు సంవత్సరాలు దాటినా పదహారేళ్ళ పడుచులా ఎంత ముద్దొస్తున్నావే తారా" అంది.

"కొంతమంది ముదుసలులు ఎప్పటికీ బాలలే..." అని తన ఆరోగ్యానికి తానే మురిసిపోతూ తారాబాయి పాట పాడి నవ్వింది.

"ఔనే అప్పటి నవ్వుకర్థమేమో చెప్పకనేపోతివి" అన్న మల్లేశ్వరికి, తారాబాయి నుండి జవాబు రాకపోయేసరికి –

"ఆ నవ్వుకర్థమేంది - చెప్పవేంది చెల్లి" అని పాట పాడడంతో మిగతా ఇద్దరూ కోరస్‌గా "ఆ నవ్వుకర్థమేంది - చెప్పవేంది చెల్లి" అని పాడారు.

"ఊ... ఊ... ఊర్కోండే" అంటూ తల పట్టుకుంది.


మళ్లీ "ఆ నవ్వుకర్థ..."

"ఉష్... చెప్పేస్తున్నానుగానీ ముందు ఈ గోల ఆపండి" అన్నది తారాబాయి. కళ్లుమూసు కొని గతంలోకి వెళ్లింది. లీలగా తన ముందు జరిగినదంతా కనబడుతోంది.

* * *

"అబ్బో... ఎన్నడూ లేనిది ఈ రోజు శ్రీవారు నాకంటే ముందుగానే స్కూలు నుండి ఇంటికే వచ్చినట్లుందే" అని భర్త చంద్రంతో అంటూనే గడ్డిమోపు గేదె గుంజకాడ వేసింది తారాబాయి. వంటింట్లోకెళ్లి ముందుగా వచ్చిన భర్తకు ఈ రోజు ఏదైనా టిఫిన్ చేయాలన్న తొందర కలిగింది.

"అబ్బబ్బబ్బ ఏమి ఎండలో... శరీరమంతా కుతకుత ఉడుకుతోంది" అనుకుంటూ వరికోత తో ఏర్పడ్డ చిటచిట పోవడానికి ముందుగా



స్నానం చేసి, ఆదరాబాదరాగా తుడుచుకొని బట్టలు మార్చుకుంది.

వెంట్రుకలు ఆరవేసి తుడుచుకున్నా తడి ఆరడం లేదు. వెంట్రుకలకు రబ్బరుబేండు పెట్టుకొని, ఉప్మాచేసి వేడివేడిగా ప్లేట్లలో సర్ది వరండాలోకొచ్చింది. భర్తకిస్తూ తనూ ఒక ప్లేటు తీసుకుని నిలబడే టిఫిన్ చేస్తోంది తారాబాయి. తారాబాయికి పొడవైన కురులు వీపు క్రింద వరకు వున్నాయి. వెంద్రుకలు తడి ఆరక చుక్క లు, చుక్కలుగా రాలిపడిన నీటి చుక్కలు సన్నని నడుముపై చీరతో కలిసి తడై వెనుక పిరుదులు కనబడుతున్నాయి.

ముంగురుల నుండి రాలిన నీటి చుక్కలు ముఖంపై ముత్యాల్లా మెరవడమేకాక ముఖం నుండి, కంఠం నుండీ జారిన చినుకులతడితో జాకెట్టు నుండి ఒంపులు సొంపుగా కనబడుతు న్నాయి. నడుము మడతలో పడ్డ నీటిచుక్కలు సన్నని నడుముకు వన్నె చేకూరుస్తున్నాయి. మనవరాళ్లకు, మనవళ్లకూ అమ్మమ్మ అయినా తారాబాయి ముఖంలో ముడతలు కూడా ముద్దు గానే ఉన్నాయి చంద్రానికి. భార్యను అదేపనిగా చూస్తూ – "ఎంత ముద్దొస్తున్నావు తారా... శోభనంనాటి రోజు పట్టుసడలని దానిలా ఉ న్నావు" అన్నాడు చంద్రం.

"ఔనౌను... అయ్యగారికి ఎప్పుడూ శోభనం ధ్యాసలే... చింతచచ్చినా పులుపు చావనట్లుం ది" అంది తారాబాయి.

"పులుపుంది కాబట్టి వలపుపై దృష్టిపోలేదు – అక్కడక్కడా తెల్లవెంట్రుకలు మినహాయిస్తే ఈ అందము ఏ సుందరాంగికి ఉంటుంది?" అన్నాడు కొంటెగా.

ప్లేటు కడిగి సర్దిపెట్టివచ్చింది తారాబాయి. తనవేళ్లను చంద్రం వెంట్రుకల సందుల్లోకి పో

కోట్లాది రూపాయలు మన అక్కౌంట్‌లో ఉన్నప్పటికీ వాటిని డ్రా చేసుకోవడానికి చెక్ బుక్ లేకపోతే ఎలా ఉంటుందో, మొహంపై 'నవ్వు'ని ఉపయోగించలేని వారి పరిస్థితి కూడా అంతే.

*   *   *

100మంది తప్పుడు వ్యక్తులను ప్రేమిం చడం వల్ల నీకు వచ్చే నష్టమేమీ లేదు. కానీ కేవలం ఒక సరైన వ్యక్తిని ద్వేషించినా అది నీ జీవితాంతం మర్చిపోలేని వేదనను మిగు లుస్తుంది.

నిచ్చి కదుపుతూ పూర్తిగా తెల్లని వెంట్రుకలున్న ఈ తెల్లని పౌర్ణమి నాటి చంద్రునికి నా నల్ల వెంట్రుకల్లో తెల్లవెంట్రుకలుంటే అందం. గిరీ శం అన్నట్లు ఏకవన్నెలో ఏముందండీ... ద్వివ న్నెలోనే మెరుపుంది. 'నల్లని ఆకాశాన తెల్లని చుక్కల నడుమనే ఆ చంద్రుడైనా ఈ చంద్రు డైనా ప్రకాశించేది'.

తారాబాయి మాటలకు ఆశ్చర్యపోయి – ఇంత తెలివైన ఈ చుక్క పదవతరగతికే ఎందు కు చుక్కపెట్టిందో...

"అదా... నేనసలు ఎం.ఎ. పూర్తయ్యేవరకూ పెళ్లే చేసుకోననుకున్నాను. కానీ మానాన్న పెళ్లి చూపులైతేకానియ్... నీకిష్టమైతేనే పెళ్లి చేస్తాను, లేకుంటే లేదన్నాడు. పిల్లవాణ్ని చూసిన తర్వాత ఏదో వంకతో పెళ్లిమాట తప్పిద్దామని ఒప్పుకు న్నాను". కాగా ఈ అందచందాలు... ఆ చంద్రు డిలాంటి గుండ్రటి ఈ చంద్రబింబము చారడేసి కళ్లు, తెల్లని ఛాయ, ఒడ్డు – పొడవు, ఎం.ఎ., బి.ఎడ్. చేసి, టీచర్ ఉద్యోగములో ఉన్న చంద్రు ణ్ణి చూసి ఈ తార మనసు వశం తప్పింది. మూర్తీభవించిన ఈ విగ్రహం అన్యాక్రాంతమవు

తుందేమోనని చదువుకు స్వస్తి చెప్పి, పెళ్లికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాను".

"ఓహో... మాటలు బాగా నేర్చావే తారక" అన్న చంద్రంతో "కవిగారి భార్యను కదా! ఆ మాత్రం మాట్లాడలేనా...? ఆరు నెలలు స్నేహం చేస్తే వాళ్లు వీళ్లవుతారని, వీళ్లు వాళ్లవుతారని సామెత. ముప్పది సంవత్సరాల నుండి కాపురం చేస్తున్నాను. మీ కవిత్వం ఎంతో కొంత అంటక పోతుందా?"

"సరే... నేనెన్నిసార్లు చెప్పినా నా మాట వినవు! నేనెలాగూ ఉద్యోగము చేస్తున్నాగా... పిల్లలకు పెళ్లిళ్లయి, వాళ్ల బాగోగులేవో వాళ్లు చూసుకుంటున్నారు. మనకు గడవని పరిస్థితి లేదు. ఆ వ్యవసాయమేదో కౌలుకిచ్చేద్దాం. ఇదిగో ఈ పేపర్లో ప్రకటన చూడు... ఉస్మానియా యూనివర్సిటీలో దూరవిద్య ఎం.ఎ. ప్రవేశపెడుతున్నారు. డిగ్రీ గట్రా లేకుండానే ఎలిజిబిలిటి టెస్ట్ ద్వారా పాసై ఎం.ఎ. చేయవచ్చు అని, - ఆ కోత... మోత... నాట్లు మానేసి హాయిగా చదువుకోవచ్చు కదా" అన్నాడు.

"పనిచేసేది మూటలకు మూటలు మీకు కట్టిస్తానని కాదు. ఎంతో కొంత మీకు చేదోడు వాదోడు ఉండడమేకాక, నాకు ఆరోగ్యం కూడా బాగుంటుంది. లేకుంటే ఇప్పటికే గుమ్మిలా అయ్యేదాన్ని. మీరు ఆరోగ్యంగా ఉండడానికి సైకిలుపై వెళ్లటంలేదా... అదే నేనూ చేస్తున్నాను. అయినా కొడవలి ఒకచేత, కలము ఒక చేత పట్టగలను" అని అభినయంతో చేతులూపి అంది.

అన్నట్లుగానే తారాబాయి ఎలిజిబిలిటీ టెస్ట్ పాసై, ఎం.ఎ. (తెలుగు)లో లచేరి టర్మినల్ క్లాసులకై రెండుసార్లు యూనివర్శిటీకి వెళ్లివచ్చింది. ఆ యూనివర్శిటీ నిర్మాణం, ఆ వాతావరణం చూస్తుంటే తన జీవితంలో ఎంత పొగొట్టుకున్నదీ గుర్తుకు వచ్చి, ఎంతగానో బాధపడింది. తన కోరిక ఈ విధంగా నెరవేరినందుకు ఎంతగానో పొంగిపోయింది. ఎన్సాన్‌పల్లి నుండి సిద్ధిపేట మీదుగా సికింద్రాబాద్ స్టేషన్‌లో దిగి, సిటీబస్సెక్కి తార్నాక వెళ్లడం - జబ్బకు బ్యాగు వేసుకొని ఆర్ట్స్ కాలేజి ముందు దిగడం - అదంతా తనకెంతో ఆనందాన్నిచ్చింది. ఎం.ఎ. ప్రీవియస్‌లో తను ప్రథమశ్రేణిలో పాసైననాడు తన భర్త ఒకచేత్తో పేపరు, ఇంకొక చేత్తో స్వీట్సుతో వచ్చాడు. ఆ రోజు జీవితంలో మరువరానిది. "అక్కినేని నాగేశ్వరరావుగారు కాలేజి బుల్లోడైతే, ఈ బుల్లెమ్మ యూనివర్సిటీ బుల్లెమ్మ అన్న మాట" అంటూ స్వీటు చేతికిచ్చాడు చంద్రం.

"ఆయన సినిమాలోనండి. నేను నిజ జీవితంలో యూనివర్సిటీ బుల్లెమ్మను" అంది చక్రాల్లా కళ్లు తిప్పుతూ బింకంగా తారాబాయి. అప్పటికే ఫైనల్ ఇయర్ క్లాసెస్‌కని లెటర్ రావడం జరిగింది. ఇద్దరూ హాయిగా కబుర్లు చెప్పుకుంటూ భోజనాలు కానిచ్చారు. మర్నాడు ఉదయం స్వయాన సిద్ధిపేటకు వచ్చి సికింద్రాబాద్ బస్సు ఎక్కించి చేయూపుతూ చంద్రం టాటాచెప్పి వెళ్లాడు. ఎంత గొప్పవ్యక్తి? తన గూర్చి ఎంత శ్రమ తీసుకున్నాడు... 'పురుషుడి అభివృద్ధి వెనుక స్త్రీయేకాదు - స్త్రీ అభివృద్ధి వెనుక పురుషుడూ ఉంటాడు' అనుకూంటుంటే ఆనందబాష్పాలు టపటపరాలాయి.

* * *

హమ్మయ్య... నీ నవ్వుకింత ఫ్లాష్‌బ్యాక్ ఉందన్నమాట... పదండి పోదాం... ఇప్పటికే లేటయినట్లుంది. కసిరెడ్డిసార్ క్లాసుందొ" అన్నది మల్లేశ్వరి. ఆ మాటతో క్లాసువైపుగా కదిలాయి అందరికాళ్లూ. ●